ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో...
సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/ శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "గౌడ/ శెట్టి బలిజ" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (29 ఆగస్టు 2026 శనివారం) రేపు (30 ఆగస్టు 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

NOTE: ఈ శ్రావణ మాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ■ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువమంది చూసుకునే అవకాశం) ■ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

తవ్వుకో.. దాచుకో... అమ్ముకో

రాత్రుల్లో తరలింపు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్వర్ణముఖి నదిని అక్రమార్కులు ఇష్టాను సారంగా దోచుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. నది లోనూ... నది పక్క స్థలాల్లోనూ తవ్వకాలు చేపట్టారు. ఫలితంగా ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


డంప్ చేసిన ఇసుక

తూకివాకమే ప్రధాన కూడలి: నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిపై రాత్రుల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లదే హవా. తూకివాకం వద్ద తుడా టౌన్‌షిప్‌కు నిర్మించిన రోడ్డు అటు గాజులమండ్యం వైపు ఇటు డీపీకండ్రిగ ప్రదేశాలకు అనువుగా ఉండడంతో వీరికి ఇదే రాజ మార్గమైంది. తుడా మార్గం ద్వారానే జేసీబీలు, హిటాచీలను తీసుకెళుతున్నారు. స్వర్ణముఖి నదిలో, సమీప భూముల్లో తవ్వకాలు చేపట్టి పొడార్ పాఠశాల సమీపంలో డంప్ చేస్తున్నారు.

టిప్పర్‌ల ద్వారా తరలింపు: తమిళనాడులో ఇసుక తవ్వకాలు నిషేధంతో అక్కడ గిరాకీ ఏర్పడింది. నాలుగు టన్నులు తరలించే వాహనాలకు మంచి ధర పలుకుతుంది. ముందుగా ట్రాక్టర్లతో పొడార్ పాఠశాల సమీపంలో డంప్ చేస్తున్నారు. అనంతరం టిప్పర్లతో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ట్రాక్టర్ ధర స్థానికంగా రూ.3,500, టిప్పర్ ధర రూ.18 వేలు పలుకుతోంది. కంటెనర్‌లో చెన్నైకి రూ.4 లక్షలు, బెంగళూరుకు రూ.6 లక్షలతో తరలిస్తున్నారు. టిప్పర్ చెన్నైకి రూ.లక్ష, బెంగళూరుకు రూ.1.5 లక్షకు విక్రయిస్తున్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడటంలేదు.

స్వర్ణముఖి నది నిజంగానే స్వర్ణం: ఇక్కడి ఇసుక నాయకులకు, అధికారులకు కాసులు కురిపిస్తోంది. మండలంలో కొత్రమంగళం, తండ్లం, డీపీకండ్రిగ, గాజులమండ్యం, పిళ్లపాళెం, జీపాళెం వరకు ఈ నదిలో నిత్యం తవ్వి తరలిస్తున్నారు. జీయో ట్యాగింగ్ విధానాన్ని ఎక్కడా అమలు చేయడంలేదు. రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం గం.6ల వరకు యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్నారు. పెద్దల హస్తం ఉండడంతో అధికారులెవ్వరూ అటువైపు కన్నెత్తి చూడటంలేదు.

శ్రీవారి ఆలయం ఎదుట రాఖీ పౌర్ణమి



శ్రీవారి ఆలయం ఎదుట పలువురు భక్తులు తమ చెల్లెళ్ల, అక్కల వద్ద రాఖీలు కట్టించుకుని వారిని ఆశీర్వదించారు. ఇందులో భాగంగా శ్రీవారి ఆలయం ఎదుట తిరుపతికి చెందిన తమ్ముడు పవిన్‌కు అక్క కుందన రాఖీ కట్టి ఆశీస్సులు అందించింది. - న్యూస్‌టుడే, తిరుమల

2న సీసీఎల్ కాఫీ కంపెనీలో ఉద్యోగాలకు ముఖాముఖి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని కువ్వాకుల్లిలోని కాంటినెంటల్ కాఫీ ప్రొడక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్(సీసీఎల్) కంపెనీలో ఉద్యోగాలకు సెప్టెంబరు 2న ముఖాముఖి నిర్వహించనున్నట్లు కంపెనీ ప్రతినిధి కృష్ణకిషోర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లు పైబడి 27 ఏళ్ల లోపు అర్హత గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు చరవాణి నంబరు 63035 78886ను సంప్రదించాలని ఆయన కోరారు.

సర్వేశ్వరుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్ వాయులింగేశ్వరుడిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన వీరికి శుక్రవారం ఆలయ ఈవో వెంకటేశులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం తరపున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, లోకేశ్‌బాబులతో పాటు కోర్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్‌తో ఆలయ అధికారులు

'కొలంబియా వర్సిటీ'తో 'వీఐటీ' ఒప్పందం

చెన్నై(వడపళని), న్యూస్‌టుడే: వీఐటీ ఇటీవల అమెరికా న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయం (కొలంబియా ఇంజినీరింగ్)తో ఓ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. న్యూయార్క్‌లోని భారత కాన్సుల్ జనరల్ బినయ శ్రీకాంత ప్రధాన్ సమక్షంలో వీఐటీ కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్, అకడమిక్ వ్యవహారాలు, గ్లోబల్ పార్టనర్‌షిప్స్ డీన్ సేన్ సొలయమనే కచానీ ఒప్పందాలపై సంతకాలు చేశారు. వీఐటీ వీసీ మాట్లాడుతూ.. కొలంబియా వర్సిటీతో డ్యూయల్ డిగ్రీ ఒప్పందాన్ని కుదుర్చుకున్న మొట్టమొదటి భారతీయ వర్సిటీగా వీఐటీ నిలిచినందుకు ఆనందంగా ఉందన్నారు. వర్సిటీ ఉపాధ్యక్షుడు డా.జీవీసెల్వం, అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ డా.ఆర్.శీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.


ఒప్పంద పత్రాలతో డాక్టర్ జి.విశ్వనాథన్, సేన్ సొలయమనే కచానీ తదితరులు

పీఎం-కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లు

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పీఎం-కుసుమ్ పథకంలో భాగంగా ఎస్పీడీసీఎల్ పరిధిలో సౌర విద్యుత్తు ప్లాంట్లను నిర్మిస్తోందని.. వాటిని గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. తిరుపతిలో శుక్రవారం పీఎం-కుసుమ్ పథకం కింద జరుగుతున్న సోలార్ ప్లాంట్ల పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్తును పగలు 9 గంటలు అందించడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కుప్పం, కడప, అనంతపురం జిల్లాల్లో ఏర్పాటు చేసిన నాలుగు సౌర విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం పూర్తయిందని, వాటిని సమీపంలోని 33//11 కేవీ సబ్‌స్టేషన్లకు అనుసంధానం చేసేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు గురవయ్య, అయూబ్‌ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు రమణా దేవి, సంపత్‌కుమార్, జనరల్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో అవినీతిపై గళం విప్పాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: అవినీతి, అరాచకాలు విద్యావ్యవస్థలో లోపాలపై యువతగళం విప్పి, ప్రశ్నించాలని.. అప్పుడే పాలకుల నుంచి సమాధానాలు, ఫలితాలు వస్తాయని ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కచ్ఛపీ ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'జెన్‌జీ స్టూడెంట్ పవర్' అనే అంశంపై ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి పాలకుల నియంతృత్వంతో విద్య అన్ని వర్గాలకు అందడం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా, దేశంలో ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వీర్యం, బలహీనపడటం దారుణమని విమర్శించారు. విద్యావ్యవస్థలో కార్పొరేట్ పెత్తనం పెరిగి విద్యను చదవడం కంటే కొనుక్కోవడం ఎక్కువైందని మండిపడ్డారు. 37 రోజుల జంతర్ మంతర్ ఉద్యమం చరిత్రలో ఓ ఘన విజయమని, పోరాట స్ఫూర్తికి నిదర్శమని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ భాజపా 12 ఏళ్ల అధికారంలో విద్యావ్యవస్థను నాశనం చేసిందని, నిరుద్యోగం ఆకలికేకలు పెరిగాయని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జెన్‌జీ ఉద్యమాలు పెరగాలని.. యువత, విద్యార్థులు మహిళలు అన్ని వర్గాలవారు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు పవిత్ర, కార్యదర్శి అక్బర్ తదితరులు మాట్లాడారు.


ఐషీ ఘోష్

ఘనంగా ఈఎఫ్ఎం 104 శ్రావణ లక్ష్మీపూజ

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతిలో శ్రావణ పౌర్ణమి మూడో శుక్రవారం సందర్భంగా 'ఈనాడు, ఈటీవీ' ఈఎఫ్ఎం 104 ఆధ్వర్యంలో కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ సహకారంతో శ్రావణ లక్ష్మీ వ్రతాలు సంప్రదాయ పద్ధతిలో భక్తి పారవశ్యంలో జరిగాయి. ఉదయం తిరుపతి పూలవానిగుంటలోని శ్రీనిధి విల్లాస్‌లో నాదెండ్ల లక్ష్మీప్రసన్న చౌదరి, నితిన్ నాయుడు స్వగృహంలో అర్చకస్వామి నిర్వహణలో ఈఎఫ్ఎం 104 ఆర్జే శిరీష వ్యాఖ్యానంతో సందడి నెలకొంది. సాయంత్రం స్థానిక కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ షోరూమ్‌లో కార్యక్రమం స్పాన్సర్ల నిర్వహణలో శ్రీలక్ష్మీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహించి మహిళలకు వాయనాలు అందజేశారు. ఈ సందర్భంగా షోరూం అధినేతలు భయ్యా రవికుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ.. తమ కంచి పెరుమాళ్ శిల్క్స్ షోరూమ్‌లలో నాణ్యమైన పట్టువస్త్రాలను అతి తక్కువ ధరలతో, అన్నిరకాల పట్టువస్త్రాలను అందజేస్తున్నామని తెలిపారు. తిరుపతితోపాటు నెల్లూరు, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు కేంద్రాల్లో షోరూంలు ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తిరుపతి షోరూం మేనేజర్ జి.రాజేష్, హెచ్‌ఆర్ మేనేజర్ పి.కల్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.




పూలవాని గుంటలోని నాదెండ్ల లక్ష్మీప్రసన్న చౌదరి స్వగృహంలో లక్ష్మీపూజ ✦ అలంకరణలో అమ్మవారు ✦ కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ షోరూంలో మహిళలు

తిరుమల బాలాజీనగర్‌లో పోలీసుల నాకాబందీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో వచ్చే నెల జరగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో కేవీ మురళీకృష్ణ ఆదేశాలతో తిరుమల పోలీసులు, విజిలెన్స్ అధికారులు శుక్రవారం స్థానిక బాలాజీనగర్‌లో నాకాబందీ నిర్వహించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్, ఏపీ అటవీశాఖ, తితిదే అటవీశాఖ, అగ్నిమాపక శాఖ, తితిదే రెవెన్యూ, బాంబ్ డిస్పోజబుల్ టీమ్స్, ఎక్సైజ్, ఆరోగ్యశాఖకు చెందిన 70 మంది సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి బాలాజీనగర్‌లో తనిఖీలు చేపట్టారు. దాదాపు 670 ఇళ్లను తనిఖీ చేసి సరైన గుర్తింపు కార్డులు లేని 27 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. 160 వాహనాల రికార్డులను పరిశీలించి రూ.41,380 పాత చలానాలను రికవరీ చేశారు. గుర్తింపు లేని మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు మాట్లాడుతూ.. భక్తుల భద్రత దృష్ట్యా తితిదే ద్వారా కేటాయించిన వ్యక్తులే ఆయా నివాసాల్లో ఉండాలని, కొత్తవారు ఎవరైనా వచ్చి నివాసం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అపరిచిత వ్యక్తులకు నివాసాలు అద్దెకు ఇవ్వొద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.


స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

ఎంబీయూలో నేడు మూడో స్నాతకోత్సవం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మోహన్‌బాబు విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవాలు వర్సిటీ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు వైభవంగా జరగనున్నాయి. ఛాన్స్‌లర్ ఎం.మోహన్‌బాబు అధ్యక్షతన సాగనున్న ఈ కార్యక్రమానికి చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.జి.ఆర్.ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎ.సి.షణ్ముగం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ వేడుకలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన రాజ్యసభ సభ్యుడు, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ వాటర్ కలర్ ఆర్టిస్ట్ పరేష్ మైథికి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయనుంది. మొత్తం 3,517 మంది యూజీ, పీజీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేయనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ కె.సారథి తెలిపారు.

104FM Tirupati
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పుణ్యక్షేత్రాలకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం భారత్ గౌరవ్ టూరిస్ట్ ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ విజయవాడ ప్రాంతీయ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అయోధ్య, కాశీ, బైద్యనాథ్ ధామ్ పేరుతో మొత్తం 10 పగళ్లు, 9 రాత్రులతోగల ఈ ప్యాకేజీలో రైలు అక్టోబరు 24న సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుందని తెలిపారు.

లక్ష్యసాధనకు సమన్వయంతో పని చేయండి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర విజన్‌ను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో నియోజకవర్గ స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు కీలకపాత్ర పోషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయం నుంచి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ గోవిందరావు, డీఆర్వో నరసింహులు, సీపీవో రాజశేఖర్ పాల్గొన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుకు ఏడాది పూర్తయిన సందర్భంగా వాటి పనితీరు, పీ-4, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కేపీఐ), పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్(పీపీపీ) పురోగతిని సమీక్షించారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల సాధనకు ఎమ్మెల్యేలు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు.

మూడేళ్ల చిన్నారిపై శునకం దాడి

ముఖంపై 20 కుట్లు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారి.. సాయంత్రం ఆటలాడుతూ చీకట్లోకి వెళ్లడంతో కుక్క ఒక్క సారిగా దాడిచేసి లాక్కెళ్లింది. శునకం చిన్నారి శరీరం, చొక్కా ఏది దొరికితే దాన్ని పట్టుకుని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసింది. చిన్నారి గట్టిగా ఏడ్వటంతో తల్లిదండ్రులు, స్థానికులు వెంటాడటంతో వదిలేసి వెళ్లింది. చిన్నారి ముఖాన్ని చిందర వందరగా చీల్చేసింది. ఈ పరిస్థితిలో చిన్నారి ముఖంపై 20 కుట్లు పడ్డాయి. గాయాల బాధతో చిన్నారి రోదిస్తోంది. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన శీనయ్య, చెంగమ్మ దంపతులు కొన్ని రోజులుగా నాయుడుపేట మండలం కలిపేడు పంచాయతీ మూర్తిరెడ్డిపాళెం పరిసర ప్రాంతాల్లో బాతులు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. దంపతుల మూడేళ్ల కుమార్తె గురువారం బయట ఆడుకుంటూ చీకట్లోకి వెళ్లింది. అక్కడే సంచరిస్తున్న కుక్క ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసింది. రాత్రి నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో సర్జన్ గురుప్రసాద్ విధుల్లో ఉండటంతో వెంటనే చిన్నారి ముఖంపై 20 కుట్లు వేసి చికిత్సలు చేశారు. ఒకటిన్నర గంట చికిత్స చేసి సురక్షితంగా చిన్నారిని కాపాడాడు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి అమర్‌నాథ్ మాట్లాడుతూ శస్త్ర చికిత్సల వైద్యులు గురుప్రసాద్ చిన్నారికి వైద్యం చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకుని కాపాడినట్లు తెలిపారు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడే వరకూ వైద్య సేవలు అందిస్తామన్నారు.


చికిత్స పొందుతున్న చిన్నారి

APSRTC
SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Providing Civil Infrastructure for Intermediate Charging Stations at Bus Station a) DBSC, Visakhapatnam in VSP District, b) PNBS, Vijayawada, NTR District, c) CBS, Tirupati in Tirupati District. 2. Providing Electrical Infrastructure for Intermediate Charging Stations at Bus Station a) DBSC, Visakhapatnam in VSP District b) PNBS, Vijayawada, NTR District c) CBS, Tirupati in Tirupati District.
For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 09.09.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time : 16.09.2026, 4.00 PM. Further details Ph. No: 9948466588/9704544452 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO.13/CCE/APSRTC/2026-27, Dt.27.08.2026, Chief Civil Engineer, Vijayawada

పురుగు మందు తాగిన భార్య మృతి

భర్త పరిస్థితి విషమం

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని అత్తివరంలో కుటుంబ కలహాలతో భార్యాభర్తలు పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. కత్తి ప్రసన్నకుమార్‌కు విజయతో పది సంవత్సరాల క్రితం వివాహమైంది. కొంతకాలంగా భర్త ప్రసన్నకుమార్ మద్యానికి బానిస కావడంతో తరచూ ఘర్షణ పడేవారు. కుటుంబ కలహాల కారణంగా ఈనెల 24న భార్యాభర్తలు ఇద్దరూ ఒకరికి తెలియకుండా ఒకరు పురుగు మందు తాగేశారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇద్దరినీ నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. రుయాలో చికిత్స పొందుతూ శుక్రవారం కత్తి విజయ(38) మృతి చెందగా భర్త ప్రసన్నకుమార్ పరిస్థితి విషమంగా మారింది.

LIC HFL
ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నెం.1, 1వ అంతస్తు, ఏ.ఎం.ఆర్. ప్లాజా, వి.వి. మహల్ రోడ్, తిరుపతి-517 501, ఫోన్ నెం. 0877-2227950

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(2)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు/ తనఖాదారులు చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసునందు చెప్పబడిన బకాయి మొత్తమును ఈ ఋణగ్రహీతలు/ తనఖాదారులు చెల్లింపులో విఫలమైనందున, దిగువ చెప్పబడిన సంతకందారు, దిగువ తెలిపిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికంగా స్వాధీనం చేసుకొనియున్నారు.

ఋణగ్రహీత: శ్రీ క్రాంతికుమార్ ఓరుగంటి — లోన్ ఖాతా నెం.: 7002130001252
ఫోన్ నెం. 9849687856
ఆస్తి వివరములు: షెడ్యూల్-ఏ: చిత్తూరు రెవెన్యూ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, చంద్రగిరి సబ్-జిల్లా, అగరాల గ్రామ పంచాయతీ, నెం.64, తిరుపతి అర్బన్ మండలం, నెం.29, అగరాల గ్రామం, సర్వే నెం.278-1ఈ, పంచాయతీ అసెస్మెంట్ నెం.46, ఇంటి నెం.1-60లో ఉన్న నివాస ఆస్తి, మొత్తం 272.87చ॥గ॥ లేదా దానికి సమానమైన 326.352చ॥మీ॥ స్థల విస్తీర్ణంతో 31/05/2017 తేదీ నాటి సేల్ డీడ్ నెం.1113/2017కు సంబంధించినది. హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: ఈతకట్టు మునిరత్నం మరియు ఇతరుల ఆస్తి, పడమర: రాజా వీధి మరియు ధనుంజయ నాయుడు గారి ఆస్తి, ఉత్తరం: దారి/పాసేజ్.

బ్యాంక్ వివరాలు (EMD మొత్తాన్ని బదిలీ చేయవలసిన ఖాతా): లబ్ధిదారుని పేరు: LIC HOUSING FINANCE LTD
బ్రాంచ్ పేరు: HDFC BANK, ఖాతా నంబర్: LHFLVW7002130001252,
IFSC Code: HDFC0000109, Property Id: VW7002130001252

రిజర్వు ధర: రూ. 43,73,000/- ధరావత్తు: 4,37,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఈ-వేలం వెబ్-సైట్	https://bankeauctions.com
ఆస్తి పరిశీలన తేదీ & సమయం మరియు ఆస్తి పత్రాల నకలు	19-09-2026, ఉ॥ 10:30 నుండి సా॥ 4:00 వరకు
టెండర్ / ఆన్‌లైన్ బిడ్ సమర్పించడానికి చివరి తేదీ	28-09-2026, సా॥ 5:00 వరకు


ఇ-వేలం తేది మరియు సమయం: 29-09-2026, ఉ॥11:00 గం॥ నుండి మ॥ 1:00 గం॥ వరకు

పైన పేర్కొన్న అస్సెట్స్/ ఆస్తుల ఈ-వేలం విక్రయానికి సంబంధించి ఇ-వేలం పబ్లిక్ నోటీసుకు కొనసాగింపుగా, సర్ఫేసి చట్టం, 2002 మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనలు, షరతులకు అనుగుణంగా, పేర్కొన్న ఆస్తులను "ఎక్కడ ఉన్నవి, ఏ స్థితిలో ఉన్నవి" మరియు "ఏది ఉన్నదో, ఏ స్థితిలో ఉన్నదో" ప్రాతిపదికన కొనుగోలు చేయడానికి LIC HFL ఆన్‌లైన్ విధానంలో ఆఫర్లను ఆహ్వానిస్తోంది.
వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు మరియు నిబంధనలు: ఈ దిగువ చెప్పబడినవి "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు ప్రశ్నించే వీలులేని ప్రాతిపదికపై మాత్రమే ఆన్లైన్ విధానం ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. ఈ వేలం ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 India Pvt Ltd వారిచే నిర్వహించబడును. ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్ M/s. C1 India Pvt Ltd వారిని సంప్రదించగలరు. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఈమెయిల్ ఐడి: andhra@c1india.com ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వారి వెబ్‌సైట్ M/s. C1 India Pvt Ltd ను సందర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. ఇతర వివరములకు సంప్రదించండి: ఫోన్:9849687856.
* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కొరకు అనుబంధం 2లోని అధికారిక వెబ్‌సైట్ https://online.lichousing.com/eauction/లో పేర్కొనబడ్డాయి
తేది: 21-08-2026, స్థలం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్షుద్రపూజల కలకలం

బీఎన్‌కండ్రిగ: పిల్లలు, యువత ఆడుకునే స్థానిక క్రీడా మైదానంలో క్షుద్ర పూజలు చేసినట్లు కనిపించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మైదానంలో ముగ్గులు వేసి నిమ్మకాయలు పెట్టి పూజలు చేశారు. ఉదయాన్నే నడకకు వెళ్లిన వారు పిల్లలు ఆటలాడే మైదానంలో వాటిని చూసి ఆందోళనకు గురయ్యారు. అధికారులు బాధ్యులను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని కోరుతున్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవితం సుఖమయం ఆనందమయం తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

EENADU Classifieds

FINANCIAL SERVICES
లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 89619 20779

PEOPLE CARE
OLD AGE HOME
డాక్టర్ లక్ష్మి ప్రియాంక & వానప్రస్థ వృద్ధాశ్రమం: ఒంగోలు నగరానికి 10 కి.మీ దూరంలో ఆరోగ్యకరమైన ఆహ్లాదకర వాతావరణంలో స్థాపించబడిన వృద్ధాశ్రమం డార్మిటరీ, సింగిల్ మరియు డబుల్ షేరింగ్ రూమ్‌లు A/C, నాన్ A/C Cont: 62811 78484, 99121 47879.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
శ్రీకాళహస్తి - పానగల్ రైల్వేస్టేషన్ అనుకుని 3 ఎకరాల స్థలం అమ్మకానికి కలదు. Cont: 99630 46149, 91775 83676.

PLOT FOR SALE
GENERAL
TUDA aprvd 201.1sq yrds, West facing Plot in Whitefield Venture, Thukivakam Village Renigunta Road, Tirupati. Call 88863 84796.
హైవేకి ఆనుకొని చంద్రగిరి దగ్గర మరియు IIT దగ్గర ఎర్రచందనం చెట్లతో ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్, ఫోన్: 95027 74175,79959 92114.

TO LET
తిరుపతి భవాని నగర్, KFC ఎదురువీధి ఓం సుపథం హాస్పిటల్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ హాస్పిటల్ / క్లినిక్ మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 98492 55026.

JOBS
ACCOUNTANT-1 No (B.COM / M.B.A) Purchase Executive-1No, (Any Degree) M/F, Exp:0-3 y|| Computer Proficiency Must Loc: Nagari. ✆ 73829 36829.
నందిపెస్ట్ కంట్రోల్ సర్వీస్-తిరుపతి నందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను.Qul: ఇంటర్/ డిగ్రీ. కంప్యూటర్ అనుభవం కలవారు. సం||ప్ర|| 95055 55716.
తిరుపతి అర్బన్ లో మా మెడికల్ ఏజెన్సీలో పని చేయుటకు డెలివరి /సేల్స్ మ్యాన్స్ కావలెను.10/ ఇంటర్, ఫుల్‌టైం, ఆకర్షణీయమైన జీతం. వివరాలకు 95530 74119/ 98480 27437.
పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 12,000 శ్రీ లక్ష్మి శ్రీనివాస పెట్రోల్ బంక్, శ్రీకాళహస్తి రోడ్డు, సంప్ర: 80747 37577.
మేనేజర్ కావలెను స్థానికులు 3+ ఏళ్ల అనుభవం, సిస్టమ్ నాలెడ్జ్, తమిళం, హిందీ ఫ్లూయెన్సీ తప్పనిసరి. Con: 86888 80433.
శ్రీలక్ష్మిమోటార్స్, శ్రీకాళహస్తి లో వర్క్ చేయడానికి టెలికాలర్ & వరదయ్యపాళెం, తొట్టంబేడు, సత్యవేడు, ఏర్పేడులో వర్క్ చేయడానికి అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91000 42503, 94914 14027.
తిరుపతిలో ప్రముఖ ఆటోమొబైల్ సర్వీస్ నందు పనిచేయుటకు సూపర్వైజర్స్ కావలెను. Qua: డిప్లమా, ఇంజనీరింగ్. ✆ 80966 66234, 86869 87733.

MARKETING/ SALES
Marketing educative: Safety PPE & Fire Safety, PND Industrial Suppliers – Sricity. ✆ 76750 40581, 77309 40410.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu